# ఇల్లు కాదు.. ఇల్లాలు

## కొండముది హనుమంతరావు

ప్రీయూనివర్సిటీ క్లాసుకు ఫిజిక్సుపాఠం చెప్పి మేడ దిగి వస్తున్న ప్రభాకరానికి మేడమెట్లదగ్గర మూర్తి కన్పించి ఒక కవరు అందించాడు. వెయిటింగ్ రూమ్‌లో కూర్చుని కవరుచించి చదువుకున్నాడు ప్రభాకరం.

అది అతని తండ్రి రామనాథంగారు వ్రాసిన ఉత్తరం.

ప్రభాకరం ఇంటర్మీడియటుదాకా ఇంటి దగ్గరే ఉండి చదువుకున్నాడు. ఆనర్సు, యమ్. యస్సీ.కి మాత్రం యూనివర్సిటీ హాస్టల్సులో ఉన్నాడు. గుంటూరువదిలి వాల్తేరు వెళ్తున్నప్పుడు ప్రభాకరం అమ్మ, బామ్మ ఎంతో దిగులుపడ్డారు. వాల్తేరునీళ్ళు పడ్తాయో, పడవో.. హాస్టలు భోజనం సరిపడుతుందో లేదో అని చాలా భయపడ్డారు. కాని ప్రభాకరానికి వాల్తేరు నీళ్ళూ, భోజనమూ సరిపడ్డాయి.

ఆనర్సు చదువుతూండగానే ప్రభాకరానికి ఎన్నో సంబంధాలు రావటం మొదలెట్టాయి. కాని ప్రభాకరం గట్టిగా చెప్పేశాడు తండ్రికి—యమ్. యస్సీ. అయితేగాని చేసుకోనని. "సరే! నీ ఇష్టం" అన్నారు రామనాథంగారు.

యమ్. యస్సీ. ఫస్టుక్లాసులో ప్యాసయినాడు.

"ఇప్పుడయినా చేసుకుంటావా?" అని అడిగారు రామనాథంగారు.

"ఏదయినా ఉద్యోగం రానీయండి—చేసుకుంటాను."

"ఉద్యోగానికేముంది? కాలేజీలు తెరిస్తే ఎక్కడో ఒకచోట దొరక్కపోతుందా?"

"అయితే పెళ్ళేనంటూరు సులభంగా కానిది?"

"అవున్రా నాయనా! పెళ్ళంటే మాటలా? మంచి సంప్రదాయం.. అందచందాలు, చదువుసంధ్యలూ ఉన్న పిల్ల దొరకటం తేలికనుకున్నావా? రంగనాథంగారి అమ్మాయిని చూసిరా. బాగా కట్నం కూడా ఇస్తారు," అని బామ్మ అందుకుంది.

కాని ప్రభాకరం ఆమెమాట విన్పించుకోలేదు.

పోస్ట్‌గ్రాడ్యుయేటుకు రెండువందల రూపాయల ఉద్యోగం రాకపోతుందా అని పెళ్ళిచేసుకున్న భాస్కరం ఏడాదినుంచీ నిరుద్యోగ బాధతోపాటు—అటు మామగారు భార్యను తీసికెళ్ళమని తొందరపెడ్తూ వ్రాసే ఉత్తరాలకు జవాబులు వ్రాయలేక పడుతూన్న అగచాట్లూ...ఏదో నూటయాభై రూపాయలు వస్తున్నాయిగదా అని భార్యతో కాపురంపెట్టిన కామేశం నిత్యావసరాలకూ, మందులూ, మాకులకూ వచ్చే జీతం చాలక నానాగడ్డి తినటం—చూస్తున్న ప్రభాకరం కనీసం మూడువందల రూపాయల ఉద్యోగమయినా వస్తేగాని పెళ్ళి చేసుకోకూడదని నిశ్చయించుకున్నాడు.

ఎండాకాలం సెలవలయిపోయి కాలేజీలు తెరవగానే ప్రభాకరానికి బెజవాడలో లెక్చరరు ఉద్యోగం దొరికింది.

బెజవాడ వెళ్ళిన నెలరోజులకి ఇంటికి వచ్చిన ప్రభాకరాన్ని చూసి బామ్మ గుండెలు బాదుకుంది

"చిక్కి శల్యమయిపోయావు. నీకా హోటలు తిండి సరిపడలేదు. మంచిఇల్లు ఒకటి చూడు. నేనువచ్చి అన్నం వండి పెడతాను:"

ప్రభాకరం ఒప్పుకున్నాడు - హోటలు భోజనం బాగుండక ఆరోగ్యం సరిగా వుండటంలేదు.

"అలాగే చూస్తాను" అని బెజవాడ వచ్చేశాడు.

అప్పటినుంచీ వారానికోసారి రామనాథంగారు ఉత్తరం వ్రాస్తుంటారు. 'ఇల్లు దొరికిందా' అని. దానికి జవాబుగా ప్రభాకరం "ఇంకా లేదు," అని మరునాడు వ్రాస్తూ ఉంటాడు.

కాని ఈసారి రామనాథంగారు. "నువ్వసలు ప్రయత్నిస్తూన్నట్లు లేదు. లేకపోతే నెలరోజులనుంచీ వెతుకుతుంటే ఒక్క ఇల్లయినా దొరక్కపోతుందా? నీకు సాధ్యం కాదంటే నేను వచ్చిచూస్తాను ఏ మాటా వెంటనే వ్రాయవలసినది.." అంటూ వ్రాశారు.

రామనాథంగారన్న దాంట్లో కొంతనిజం లేకపోలేదు. ప్రభాకరం మొదట్లో ఊరు తెలిసిన మూర్తిని జంటబెట్టుకుని నాలుగు రోజులు ఇంటికోసం వెతికాడు.

ఒక ఇంటాయన కులగోత్రాలడిగాడు. చెప్పాడు ప్రభాకరం. పెళ్ళి అయిందా - అని అడిగితే 'కాలేదు' అన్నాడు - అనుభవశూన్యుడయిన ప్రభాకరం. ఒక్కసారి ఆయన మొహంలో అసంతృప్తి గోచరించింది. అది గమనించినమూర్తి "పెళ్ళికాలేదుకాని.. అయినట్లేనండి" అన్నాడు.

"అంటే!" ఆయన క్వశ్చన్ మార్కు మొహం పెట్టాడు.

"అదేమిటి?" అన్నట్లు ప్రభాకరం మూర్తి వంక చూశాడు. మూర్తి "అది అంతేలే! మాట్లాడకు" అన్నట్లు కన్ను కలిపాడు. వేయి అబద్ధాలాడయినా ఒక పెళ్ళిచేయమన్నట్లు, ఒక పచ్చిఅబద్ధమాడి ఇల్లు చూసిపెట్టామనుకుంటున్నాడు కాబోలు మూర్తి. అనుకుని ప్రభాకరం ఊరుకున్నాడు.

"మేనరికం ఉందండి. రేపు మాఘమాసంలో చేసుకుంటాడు. ఈలోగా వాళ్ళ బామ్మవస్తుంది."

"అల్లాగా!" అంటూ ఆయన తృప్తిగా నవ్వి ఇంటి తాళంతీశాడు.

వంటగది అనబడే ఒక చీకటికొట్టు, వెలుతురూ-గాలీ అంటువ్యాధులు అన్నట్లు వాటి సంబంధమూ, సంపర్కమూ ఏమాత్రం లేని రెండు చిన్నగదులు - వెరసి నలభై రూపాయలు చెప్పాడు. పైగా బాత్‌రూమ్ లేదు; ఒకటే లెట్రిన్.

ప్రభాకరానికి ఆ ఇల్లేమాత్రం నచ్చలేదు.

"ఏమంటావోయ్!" అన్నాడు మూర్తి వెలుపలికి వచ్చాక.

"ఎలా గోయ్. ఆ ఇంట్లో ఉండటం! బాత్‌రూమ్ లేకపోతె మానె ఇవతలే నీళ్ళు పోసుకోవచ్చు. కాని గాలీ వెలుతురూ లేకుండా ఎలా ఉండటం?"

"ఫానూ, లైటూ వేసుకుంటేసరి!"

"మహానుభావా! అరవై నాలుగు కృత్రిమ సౌకర్యాల మధ్య ఉండటమంటే తలనొప్పినాకు."

ఆ మరునాడు ఇంకో ఇంటికి తీసికెళ్లాడు మూర్తి,

మేడమీద భాగం. విశాలమైన వంటగది. వంట సామగ్రి పెట్టుకునేందుకు మూడు అల్మారాలు పొగపోయేందుకు చిమ్నీ గాలీ వెలుతురు వచ్చేందుకు వెంటిలేటర్లు మూడు గదులు విడివిడిగా. ముందుగది డ్రాయింగ్ రూమ్‌గా ఉపయోగించుకోవచ్చును.

మరొకటి స్టడీరూమ్‌గా మార్చుకోవచ్చును. బాత్ రూము, లెట్రినూ పైనే ఉన్నాయి.

ప్రభాకరానికి ప్రాణం లేచి వచ్చింది.

"అద్దెంతో అడిగావోయ్!" అన్నాడు మెల్లగా మూర్తితో.

"మొన్నటిదాకా రేడియో ఇంజనీరు గారుండిపోయారు. వాళ్ళు వందరూపాయ లిచ్చేవాళ్ళు."

ప్రభాకరానికి గుండెలాగినంత పనయింది మూర్తి ఏమాత్రం ఆశ్చర్యపడలేదు. మారు మాట్లాడకుండా దిగి వచ్చారు ఇద్దరూ.

"అలాగుడ్లు తేలేసేవేమోయ్?" రోడ్డు మీదికి వచ్చాక అడిగాడు మూర్తి.

"ఇంకా నయం. గుండెలాగలేదు. అందుకు సంతోషించు. వందరూపాయలే?"

మరేమిటనుకున్నావ్? అవ్వాకావాలి, బువ్వాకావాలి అంటే ఎలా? గాలీ, వెలుతురు అన్ని సౌకర్యాలు ఉన్నాయిగా, తీసుకో. పోతే పోయినయ్ వందరూపాయలు.

"ఇంటికి వందరూపాయలు పెడ్తే మిగిలిన ఎనభై నాలుగు రూపాయిలతో ఎలా కాపురం వెలగబెట్టటం."

"ఇంటి దగ్గఱనుంచి నెల నెల ఒకవంద తెప్పించుకుంటూ ఉండు."

"ఏడ్చినట్లే ఉంది నీ సలహా;"

ఇక ఇంటికోసం ప్రయత్నించలేదు ప్రభాకరం.

ఇప్పుడు తనుంటున్న రూమే మంచిదను కున్నాడు మేడమీద విశాలమైన ఒకే ఒకగది. క్యాంప్ కాటు, ఈజీచెయిర్, మూడు పేము కుర్చీలు వేయగా ఎంతో ఖాళీ ఉంది. ముందు బాల్కనీ ఉంది. పక్కనే ఓపెన్ స్పేస్ ఉంది. అద్దె ముప్పై అయిదు ఇస్తున్నాడు.

ఇంటివాళ్ళు క్రింద ఉంటున్నారు. చాలా మర్యాదస్తులు. రేడియో పెట్టుకుంటేను, ఏదయినా వ్రాసుకుంటూ రాత్రి పదకొండు, పన్నెండుగంటలదాకా లైటు వేసి ఉంచితేను ఏవ్వేరకం కాదు.

తను చేరని ముందు ఈ రూములో ఎంతో మంది ఉంటూ వచ్చారు. ఒకళ్ళు నెలరోజుల కన్నా ఎక్కువ ఉండలేకపోయారు. అందుకు కారణం లేకపోలేదు.

మేడకు అటు ఇటు ఉన్న ఇళ్ళలో కాలేజీలో చదువుకొనే అమ్మాయి లున్నారు. ఈగదిలో చేరినవాళ్ళ చూపులు ఎప్పుడు ఆ అమ్మాయిల మీదే ఉండేవి. ఈ బాధ పడలేక వాళ్లు ఇంటాయనతో చెప్పుకున్నారు.

"మీరు అలాంటి పోకిరీవాళ్ళకు గది అద్దెకిస్తే ఎలాగండి? మా పరువు మర్యాద లేమయినా నిలిచేటట్లున్నాయేమో చూడండి!"

"నేనేం చేసేది"...అంటూ నీళ్ళు నమిలాడు.

నిజమే! ఆయన ఏం చేయగలడు?— వాళ్ళకుండాలిగానిబుద్ధి. పోనీ తనుపోయి పక్క ఇళ్ళలో ఉంటున్న అమ్మాయిల వంక చూడవద్దని చెప్తే చూడకుండా ఉంటారా?

ఆ అమ్మాయిలు ఈయనతో లాభంలేదని ఫారిన్‌లో పి హెచ్.డి. చేస్తూన్న వాళ్ళమ్మాయికి వ్రాశారు ఆ అమ్మాయి వెంటనే— "కంప్లెయింట్ బుక్" ఒకటి పెట్టమని వాళ్ళ నాన్నగారికి వ్రాసింది. కంప్లెయింట్ రీజనబుల్ గా ఉంటే గది ఖాళీ చేయాలి!

దాంతో పాపం గదిలో చేరిన ప్రతి వాడూ నెలకన్నా ఎక్కువ ఉండలేక పోతున్నారు. కాని ప్రభాకరం చేరి అయిదు నెలలయినా ఒక్క కంప్లెయింటయినా లేదు ఆ కారణాన ఇంటి వాళ్ళకు కూడా ప్రభాకరం అంటే ఎంతో గౌరవం, మరెంతో అభిమానం!

ఇంత మంచి గదీ, మర్యాదగల వాళ్లనూ వదిలిపెట్టి—ఆరోగ్యం సరిగా ఉండని కారణాన యాభై రూపాయలుపోసి సౌకర్యాలు లేని ఇంట్లో ఉండటం ఎందుకులే. అని బామ్మను తీసికొచ్చే ప్రయత్నంనుంచి విరమించుకున్నాడు. నీళ్ళు అలవాటుపడితే ఆరోగ్యం అదే బాగుంటుంది. మొదట్లో కన్నా ఇప్పుడు నయంగా ఉంది కొంత వరకు!

కాని రామనాథంగారు ఉత్తరాలు వ్రాస్తూనే ఉన్నారు—

ప్రభాకరం ఏం సమాధానం వ్రాయాలా



# ★ ఇల్లు కాదు..ఇల్లాలు ★

అని ఆలోచిస్తూనే ఉన్నాడు. మూర్తి కాల్క్యులస్ క్లాసు ముగించుకుని వచ్చాడు.

"మీ నాన్నగారినుంచేనా ఉత్తరం?"

సమాధానంగా ఉత్తరం అందించాడు ప్రభాకరం.

మూర్తి చదువుకుని—"దీనికోసం అంత దిగులెందుకు? శుభ్రంగా రాసేయి-రమ్మని."

"ఆయన్ని రమ్మనా?!" ఆశ్చర్యపడ్డాడు ప్రభాకరం.

"అవును. ఆయన్నే. ఏం?"

"ఇన్నాళ్ళదాకా నువు తెలివిగలవాడి వనుకుంటున్నాను."

"ఏం? నా సలహా అంత తెలివి తక్కువ తనంగా ఉందా?"

"వెధవతనంగా కూడా ఉంది. ఆయన వచ్చారా—ఏదో ఒక ఇల్లు సెటిల్ చేసేస్తారు—చీప్‌లో. అది ఎలా ఉండేది, ఎంత అసౌకర్యంగా ఉండేది నేను వేరే చెప్పనక్కర్లేదు. ఆ మాత్రం మనం చూడలేక పోయామని చవటక్రింద లెక్క కట్టారు. అసలు విషయం ఆయనకేం తెల్సు? మన మెటువంటి సౌకర్యాలు కోరుతున్నామో ఆయనకేం అర్థమవుతాయ్?"

ప్రభాకరం చెప్పినమాట నిజమేననిపించింది మూర్తికి.

జీవితంలో అనుభవాలు ఇంకా బొప్పి కట్టేలా నెత్తిన కొట్టలేదు కాబట్టి, ప్రభాకరం ఆలోచనలు సుఖమూ, సౌకర్యాల మీదికి పోతున్నాయి. ఇన్నాళ్ళూ స్వంత ఇంట్లోనూ, హాస్టల్లోనూ ఉంటూ వచ్చాడు కాబట్టి చాలీచాలని అద్దెకొంపల్లో కాలం వెళ్ళబుచ్చే సహనం ఇంకా ఏర్పడలేదు. సంసార జంఝాటంలోకి దిగలేదు కాబట్టి అవసరం తాలూకు ఒత్తిడి బాగా అవగాహనం కావటంలేదు.

ఉన్నంతలో ఉండి, లభించినదానితో తృప్తిపడితేగాని మనశ్శాంతి ఉండదని, జీవితాలు గడవ్వని తెల్సుకున్న రామనాథంగారు ఏదో ఒక ఇల్లు ఖాయంచేసిపోతారనే మాట నిజమే!

ప్రభాకరం పరిస్థితి మూర్తి హృదయంలోని సానుభూతిని చూఱగొంది.

"నాకేమీ పాలుపోవటంలేదు మూర్తీ! ఏంచేద్దామంటావ్?" మొహం వ్రేలాడేశాడు ప్రభాకరం.

"సాయంత్రం ఉత్తరం వ్రాసేయి—ఒకటీ రెండు రోజుల్లో ఏదో ఒకటీ ఖాయం చేసుకుని తెలియజేస్తానని."

ప్రభాకరం భయంకరమైన వార్తేదో విన్నట్లు ఉలిక్కిపడి—

"వద్దు బాబూ! నేను తిరగలేను. ఆ వంద రూపాయల మేడలో ఎవరూ చేఱలేదుగా ఇంతవరకు. బేరమాడితే ఎనభయికో, తొంభైకో ఈయకపోరు. అది తీసేసుకుందాం." అని అన్నాడు.

బహుశా ప్రభాకరానికి పూర్వం నాలుగయిదు రోజులు కాళ్ళునొప్పులు పుట్టేలా ఇళ్ళకోసం తిరిగిన తిరుగుడంతా జ్ఞప్తికి వచ్చి ఉంటుంది!

"ఎవ్వరూ రాకపోతే ఆయన ఖాళీగానే ఉంచుతాడుగాని—కానీ అద్దె తగ్గించడు. రేపు చూద్దాంలే..."

కాలేజీ వదిలేశారు. ఇద్దరూ గృహోన్ముఖులయ్యారు.

* * *

కాఫీ తెచ్చేందుకు హోటలుకుపోయిన నౌకరు కుర్రాడు ఇంకా రాలేదేమిటా అని బాల్కనీలోకి వచ్చి రోడ్డుమీదికి చూస్తోన్న ప్రభాకరానికి తన రూమువైపే వస్తోన్న మూర్తి కన్పించాడు.

"హల్లో! గుడ్ మార్నింగ్!" విష్ చేశాడు మూర్తి క్రిందినుంచే.

మూర్తి మొహంలో ఎన్నడూ లేని ఆనందం వెల్లివిరుస్తోంది. మంచి ఇల్లేమైనా చూసివచ్చాడా ఏమిటి?

"బెస్ట్ మార్నింగ్! ఏమిటీ విశేషం! అంత సంతోషంగా ఉన్నావీపూట?"

"నీ సమస్యకు మంచి పరిష్కారమార్గం గోచరించింది."

"ఏమిటో అది. నాకుకూడా చెప్పు. విని సంతోషిస్తాను."

అంతలోకి బాయ్ కాఫీ తెచ్చాడు.

కాఫీ సిప్ చేస్తూ "సంధ్యమీద నీ అభిప్రాయమేమిటి?" అని అడిగాడు మూర్తి-కాఫీపొగల్లోకుండా ప్రభాకరాన్ని చూస్తూ.

ప్రభాకరానికి మూర్తి ప్రశ్న చాలా అసందర్భంగా కన్పించింది-తన ఇంటిసమస్యకూ సంధ్యమీది తన అభిప్రాయానికి గల సంబంధమేమిటో అవగాహన కాలేదు.

"బుద్ధిమంతురాలు. మర్యాద తెలిసిన పిల్ల. తెలివితేటల్లో యావరేజ్."

మూడుమాటల్లో తన అభిప్రాయం చెప్పాడు ప్రభాకరం.

"అంతవరకు బాగానే ఉంది - అందచందాల్లో?"

తను ఇల్లుమాని పెట్టమన్నాడు గాని-పెళ్లి సంబంధం కాదే - అని ఆశ్చర్యపడసాగాడు ప్రభాకరం.

"ఫర్వాలేదు బాగానేఉంటుంది. ఎబవ్ యావరేజ్..."

ప్రభాకరం పరిశీలనగా సంధ్య నెన్నడూ చూడలేదు. ఆమాటకొస్తే ఏ ఆడపిల్లనూ-సౌందర్యం అంచనావేసే దృష్టిలో చూడలేదు. ఒక రోజునమాత్రం సంధ్యా, శ్యామా క్లాసుకొకటిగా వచ్చారు. శ్యామ కట్టిన నైలాన్ శారీలోంచి లంగా, జాకెట్టూ-ఆ వెనుక శరీరమూ కన్పిస్తూ చాలా అసభ్యంగా ఉంది; సంధ్యకట్టూ-బొట్టూ అతి సహజంగానూ, ఎంతో సభ్యత సూచిస్తూను పవిత్రభావం కలుగజేస్తున్నాయి.

"నీమీద ఆ అమ్మాయికి సదభిప్రాయమే ఉంది..."

"నువ్వనేది నాకసలేమీ అర్థంకావటంలేదు. మన గృహాన్వేషణలో సంధ్య ప్రసక్తి దేనికి!"

"ఇల్లుచూసి ఇల్లాల్ని చూడమన్నారు పెద్దలు. కాని నేనుమాత్రం ఇల్లాలిని ముందు చూసుకుంటే ఇల్లు దానంతటదే వస్తుందంటాను."

"నీ మొహం. ఆ సామెత నీకర్థంకాలేదు. ఇంటి పరిశుభ్రత, అలంకరణనూ బట్టి ఇల్లాలి అలవాట్లూ, అభిరుచులూ తెల్సుకోవచ్చునని దాని అర్థం."

"నా ఉద్దేశం ఇద్దరం తప్పుగా అర్థం చేసుకున్నామని. అదంతా మనకనవసరం ప్రస్తుతం. నేను చెప్పినట్లు నడుచుకుంటే నువు కోరుకొంటున్న సౌకర్యాలు సమస్తమూకల మంచి ఇల్లు ఒకటి అద్దెలేకుండా దొరుకుతుంది."

ప్రభాకరం ఆశ్చర్యపోయాడు. అద్దె లేకుండా అన్ని సౌకర్యాలుగల ఇల్లా? ఎంతవరకు నిజం-మూర్తి అనేది?

"పరిహాసాలాడుతున్నావా మూర్తీ?

పొద్దున్నే...అందులో నీతోనా?"

* * *

గవర్నరుపేటలో కొత్తగా ఒక మేడ కట్టారు-ఇటీవలే రిటైరయిన సూపరింటెండింగ్ ఇంజనీరు సుందరంగారు. ఆయన కుమార్తె సంధ్య. ఇంటరు రెండవ సంవత్సరం చదువుతోంది. మూర్తి నాన్నగారు, సుందరంగారు బాల్య స్నేహితులూ, దూరపుబంధువులూ అయిన కారణాన మూర్తి సంధ్యకు మేథమేటిక్స్‌లో ట్యూషన్ చెప్తున్నాడు.

"అమ్మాయి మేథమేటిక్స్‌లో ఇప్పుడు ఫర్వాలేదు. కాని ఫిజిక్స్‌లో చాలా పూర్ గా ఉందండి," అన్నాడు మూర్తి ఆనాడు పాఠంముగించి ఇంటికి పోబోతూ.

"అలాగటోయ్. మరి ఇన్నాళ్ళదాకా చెప్పావు కాదేం? పరీక్షలుకూడా దగ్గఱకు వచ్చినట్లున్నాయి." సుందరంగారు ఆదుర్దాపడ్డారు.

"స్వంతంగా చదువుకుని మేకప్ చేసుకుంటుందేమోనని ఇన్నాళ్ళూ చూశాను.

# ★ ఇల్లు కాదు .. ఇల్లాలు ★

కాని...."

"మరి ఫిజిక్స్‌లో ట్యూషను చెప్పేవాళ్ళెవరూ లేరా?"

"లేరండి...అదేను తిప్పలు."

"ఫీజు బాగా ఇస్తామన్నా చెప్పేవాళ్ళు లేరా?"

"నే నంటే మనవాళ్ళుకదా అని ఇంటికి వచ్చి చెపుతున్నాను. అందరూ ఎందుకు వస్తారండి?"

"పోనీ మనింటికివచ్చి చెప్పకపోతే మానె వాళ్ళింటికే పోయి చెప్పించుకుంటుంది."

"కాని పెళ్ళికానిపిల్లను పంపిస్తున్నామంటే..."

"అవునోయ్. నువ్వనేదీ ఆలోచించాల్సిన విషయమే. మరేం చేద్దామంటావ్?"

"మా ఫ్రెండొకడున్నాడండి. చాలా మంచివాడు. మర్యాదస్తుడు—ప్రభాకరమని. మన అమ్మాయివాళ్ళకి కాలేజీలో చెప్పేది అతనే. అడిగిచూస్తాను. ట్యూషనేమయినా చెప్తాడేమో!"

"ఫామిలీతోనే ఉంటున్నాడుగా!"

"ఇంకా పెళ్ళికాలేదండి...కాని బుద్ధిమంతుడండి."

"అయినా అతని ఇంటికెలా పంపిస్తామోయ్! లోకులేమనుకుంటారు?"

"అడిగిచూస్తాను—పోనీ మనింటికివచ్చి చెప్తాడేమో!"

"జీతం బాగా ఇస్తామని చెప్పు."

"ఆ మాటంటే అసలికే మోసం వస్తుందనోయ్."

* * *

పాఠం చెప్పి ఇంటికి పోబోతున్న ప్రభాకరాన్ని ఆపింది సంధ్య—"ఉండండి! కాఫీ తెస్తున్నది వంటమనిషి."

కాఫీ సిప్ చేస్తూ—"మేడమీదంతా ఖాళీగా ఉంచారేమిటండి?" తెలియనట్లు అడిగాడు ప్రభాకరం.

"మా అన్నయ్యకు మద్రాసు ట్రాన్స్‌ఫరవటంతో ఖాళీగా ఉంది. అద్దెకియ్యాలనుకుంటున్నాం. వందరూపాయలు చెప్తున్నారు మా నాన్నగారు. ఇంకా ఎవ్వరూ రాలేదు."

"వంద రూపాయలేనా? కళ్ళకద్దుకు తీసుకోవచ్చును కదండి—ఇన్ని సౌకర్యాలున్న మేడ."

ఇంటికివచ్చి చెప్పించుకుంటామన్న మగపిల్లలకీ. ఆడపిల్లలకీ-తనకు తీరదని_ట్యూషను చెప్పనన్న ప్రభాకరం ఇంటికిపోయి రోజూ శ్రద్ధగా సంధ్యకు ట్యూషను చెప్పటం విద్యార్థులకూ, లెక్చరర్లకూ ఆశ్చర్యం కల్గించింది.

విద్యార్థులు గుసగుసలాడుకుంటున్నారు. గోడలమీదకెక్కించే వాళ్ళు మాగాని ప్రభాకరం ప్రవర్తనమీదకల గౌరవం, అతని విద్యాబోధనమీది అభిమానమూ వలన అలాంటి అసభ్యమైన పనులేమీ చేయ సాహసించలేదు.

కాని ఇంగ్లీషు లెక్చరరు రావు ఎవరూ లేకుండా చూసి-"సంధ్యకు ఇంటికిపోయి ట్యూషను చెపుతున్నావుటగా. ఏమిటా గిరాకీ?"

"ఆ గిరాకీ ఏముంది? వాళ్ళ నాన్నగారు అడిగారు. చెపుతున్నాను. అదీగాక..."

"ఆ అమ్మాయి ప్రార్థించింది... అంతేనా?" అంటూ వ్యంగ్యంగా నవ్వాడు రావు.

"ఆ అమ్మాయెందుకు ప్రార్థిస్తుంది?" కోపం చంపుకుంటూ ఎదురు ప్రశ్న వేశాడు.

"ఐయాం సారీ! ఎందుకు ప్రార్థిస్తుంది_ ప్రేమిస్తుందిగాని..." అంటూ వెకిలిగా నవ్వాడు రావు.

అంతలోకి బెల్ కొట్టారు.

"క్లాసుంది" అంటూ ప్రభాకరం వెళ్ళిపోయాడు.

ఆ సాయంత్రం ఇంటికిపోతున్న మూర్తిని కేకవేశాడు.

మధ్యాహ్నం రావు అన్నమాటలన్నీ పూసగుచ్చినట్లుగా చెప్పాడు.

"అలా విచారిస్తావేమోయ్ సంతోషించక"

"ఏం సంతోషించమంటావ్? నీ ప్లాను కాదుగాని-నా పేరు పరువు-ప్రతిష్ఠలూ పోయేటట్లున్నాయి. ఇవ్వాళింత అన్నాడు రేపు రాజీ అంటాడు. ఎల్లుండి విద్యార్థులే అడుగుతారు. నేనేముఖం పెట్టుకు తిరుగుతాను. రాజీనామా ఇచ్చి ఊరు విడిచిపోవాల్సిందే!"

"అక్కడే పొరపడుతున్నావ్. విద్యార్థులుకూడా అంటారు. అక్కడితో ఆగరు. బ్లాకు బోర్డులమీదకూడా వ్రాస్తారు. కాని నీవు రాజీనామామాత్రం ఈయకూడదు. ఈయవు నాకు తెల్సును."

పదిహేనురోజులు గడిచినాయి.

ఇంతలో ఉత్తరం వచ్చింది రామనాథం గారినుంచి_"నేనువచ్చి కనుక్కుందామంటే ఇక్కడ పనులుతీరటం లేదు. ఏం చేస్తున్నావ్ నీవు? నాలుగయిదు రోజుల్లో ఏదో ఒకటి ఖాయంచేసి ఉత్తరం వ్రాస్తానన్నవాడివి పదిహేనురోజులయినా అతీగతీ లేదు. ఆరోగ్యం తాలూకు ప్రాముఖ్యం ఇంకా నీకు తెలిసినట్లు లేదు. ఆరోగ్యం తాలూకు ప్రాముఖ్యం ఇంకా నీకు తెలిసినట్లు లేదు. ఆరోగ్యం ఉంటేనే ఏ సుఖాలయినా పొందగలేది!"

మూర్తి దానికి సమాధానం వ్రాయించాడు.

"ఒక ఇల్లుచూచాను. అదికూడా ఖరారు లేదు. పెళ్ళిపని అయిదారు రోజుల్లో తాళం చెవి ఇస్తామన్నారు."

"ఇంత వచ్చి అబద్ధమా! కొంపదీసి ఉత్తరం అందుకోగానే ఆయనవచ్చి 'ఏది! ఆ ఇల్లు. చూద్దాంపదండి' అంటేఏం చెప్తాం? మొత్తానికి నువ్వు నా పరువు మంట కల్పేటట్లున్నావ్!"

"మాట్లాడకుండా నే చెప్పినట్లు చేయి. లేదా నన్ను పోనీయి. నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో..." కోపం నటించాడు మూర్తి.

మూర్తి అన్నంతపనీ అయింది.


బ్లాక్ బోర్డుమీద ప్రభాకరం సంధ్య ఇద్దరి పేర్లూ కల్పి వ్రాసిఉన్నాయి.

ప్రభాకరం వెంటనే సెలవుచీటి ప్యూను ద్వారా ప్రిన్సిపాలుకు పంపించి రూముకి పోయాడు; ఎలా పోతాడు క్లాసుకు?

మూర్తి సాయంత్రం వచ్చేసరికి ప్రభాకరం ముసుగుతన్ని దోమతెర మరి వేసుకుని పడు

(55-వ పేజీ చూడండి)

PAKCO పాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ఆయిల్ ఇంజనులు
—: ప్రత్యేక లక్షణములు :—
* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాస్క్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు




మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు:
Grams 'LAMP'
Phone .3617
K. S. SHIVJI & CO., (Estd. 1903)
పోస్టు బాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.

## ★ ఇల్లుగాదు.. ఇల్లాలు ★

(10-వ పేజీ తరువాయి)

కుని ఉన్నాడు.

"ఏడ్చినట్లేఉంది నీతెలివి!" దోమతెర తొలగించుకుని కుర్చీ మీద కూర్చుంటు కామెంట్ చేశాడు.

"ఇవ్వాళ ట్యూషనుకు పోవా?"

"ఏ మొహంపెట్టుకుని పొమ్మంటావ్?"

"అదే నేనూ అనబోతున్నాను. ఇక పోవద్దు వాళ్ళింటికి నే నొకటి అడుగుతాను నిర్మొహమాటంగా చెప్పాలి."

"అడుగు: మంత్రసాని తనానికి ఒప్పుకున్న తర్వాత తప్పేదేముంది?"

"నువ్వు సంధ్యను ప్రేమిస్తున్నావా?"

"ఆ విషయం మీ చెల్లాయినడుగు..."

"అయితే ఇంకేం?"

"కాని ఆ ముసలాయన..."

"అది నేను చూస్తానుగా...మంత్రసాని తనానికి ఒప్పుకుంటానిగా..."

*　　*　　*

మూర్తి సుందరంగారింటికి పోయేసరికి ఆయన పచార్లు చేస్తున్నారు. కోపం, విసుగూ సమపాళ్ళలో కల్సి మొహంలో భయంకరమైన ఛాయలు సృష్టించాయి.

"ఏడోయ్, మీ మిత్రుడు ప్రభాకరం? ఈ రోజు ప్రయివేటు చెప్పటానికి రాలేదేం?"

"రాలేదండి...కాలేజీలో గొడవ చేస్తున్నారట."

"అవును. విన్నాను. మన మ్మాయీ చెప్పింది. ఒకటే ఏడ్పు అది- కాలేజీనుంచి వచ్చినప్పటినుంచి మనవాళ్ళు ఉత్త తెలివి తక్కువ వాళ్ళు, కుసంస్కారులూ నోయ్. లేకపోతే ఏమిటూ చెప్పు ఈ గొడవ?"

మూర్తిమనసు కొంచెం కుదుటబడింది. ఆయన కోపమూ, విసుగూ ప్రభాకరం, సంధ్యలమీదకాదు, 'కుసంస్కారుల' మీద.

"మన సంప్రదాయం అటువంటిది, దానికి మనమేం చేస్తాం చెప్పండి. పెళ్ళికాని యువకుడూ, పెళ్ళికాని యువతి మాటాడుకున్నా తప్పుగా ఎంచుతారు."

"కాలాన్నిబట్టి సంప్రదాయాలూ, ఆచారాలుకూడా మారాలి. వెనక ఇలా కాలేజీ చదువులులేవు కాబట్టి ఆడపిల్లలు బయటికి వెళ్ళేవారుకాదు. పరాయి మగవాళ్ళతో మాటాడాల్సిన అవసరమూ ఉండేదికాదు. కాని ఇప్పుడెలా కుదురుతుంది? ఆడవాళ్ళు కూడా ఈరోజుల్లో కాలేజీ చదువులు చదువుతున్నారాయె ఉద్యోగాలు చేస్తున్నారాయె. అలాంటప్పుడు మగవాళ్ళతో మాటాడకుండా, కలవకుండా ఎలా కాలం గడుస్తుంది?"

"మీ రనేది నిజమే ననుకోండి. లోకానికి ఎదురీదలేముకదండి. ప్రభాకరం ఇక రానంటున్నాడండి. తలవంపులుగా ఉందిట. మిమ్మల్ని చూడటానికి మొహం చెల్లటంలేదుట.

"మరీ అంతమంచితనం పనికిరాదోయ్ అతనికి. అతనేం తప్పుచేశాడని నా మొహం చూడలేకపోవటానికి? అతన్ని నేను కని పెట్టూనే ఉన్నాను. చాలా మంచి వాడోయ్. ఎలాగు అతను రాకపోతే మరి! పరీక్షలుకూడా దగ్గరలోకి వస్తున్నాయి."

"అదే నేనూ ఆలోచిస్తున్నానండి. ఇది వరకు చదివిందంతా ఒక ఎత్తు. ఈ నెలా పది హేనురోజులు చదివింది ఒక ఎత్తు."

"అదేనోయ్. ఇప్పుడా ట్యూషనుమానితే అమ్మాయి ఎందుకూ పనికిరాదు. క్లాసుమాట అలా ఉంచి కనీసం ప్యాసుకూడా కాదు. ఫలానావారమ్మాయి ఇంటర్మీడియట్ తప్పిందంటే ఎంత తలవంపులు! రేపు క్లబ్బులో తలఎలా ఎత్తుతాం?"




# పుస్తక సమీక్ష

## త్రిశంకుని నరకం

["త్రిశంకుస్వర్గం" (నాటిక) రచన: విడియాల చంద్రశేఖరరావు; ప్రచురణ: కవితా పబ్లికేషన్స్, బీసెంటురోడ్డు, విజయవాడ 2. క్రౌన్‌సైజులో 44 పేజీలు. వెల 70 న. పై.]

ఒకానొక మధ్యతరగతి కుటుంబీకుడయిన రామ్మూర్తి గుమాస్తా వుద్యోగం చేస్తున్నాడు. సహధర్మచారిణి పద్మ—ఇంట్లో పిల్లలూ వుంటారు. మధ్యతరగతి గుమాస్తాలందరిలాగే రామూర్తి కష్టాలు పడుతూ వుంటాడు—జీతం చాలక. అప్పులవాళ్లు రావటాలూ, పిల్లలు స్కూలుజీతాలు అడగటాలూ—లాంటి సంఘటనలు జరుగుతూ వుంటాయి. ఆఖరికి ఈ నాటిక రచయిత 'శివరాం' అనేపాత్రరూపంలో రంగం మీదికొచ్చి, "భార్యకూడా భర్తతోపాటు ఉద్యోగం చెయ్యాలి, అప్పుడే సంసారాలు బాగుపడతాయని ఒక దివ్యసందేశాన్ని ఉద్ఘాటించటంతో నాటిక ముగిసిపోతుంది."

ఆచార్య ఆత్రేయ "గుమాస్తా" అనే నాటకం రాశారు. ఈ నాటిక చదువుతూ వుంటే ఆ నాటకం గుర్తుకు వస్తుంది. ఆ నాటకంలోలాగే అప్పులవాళ్లు రావటం, ముష్టివాళ్లు రావటం, ఇతరసంఘటనలూ జరగటం వంటివి ఈ నాటికలోనూ జరుగుతాయి. రామ్మూర్తి పాత్ర పెద్ద పెద్ద సంభాషణలు పలుకుతుంది. దేశం మీదా, ప్రభుత్వం మీదా, సమాజం మీదా విరుచుకుపడ్డాననుకుని డైలాగులతో తిడుతుంది! ఒకచోట అప్పులవాడు ఇంటికి రాగా—రామ్మూర్తి వెంటనే అతన్ని తిట్టేస్తాడు. "ఆరు నెల్లయినా దగ్గర్నుంచి అప్పుతీసుకున్నావు. వడ్డీ అఖర్లేదు, ఆ అసలు పారేయించు" అంటాడు వడ్డీ వ్యాపారి న్యాయంగానే. కాని రామ్మూర్తి మంచి మర్యాదా లేకుండా మాట్లాడేసి "పశువులా ప్రవర్తిస్తున్నావు" అని కూడా అనేస్తాడు. ఇట్లా రామ్మూర్తిచేత అనిపించటంవల్ల వడ్డీ వ్యాపారుల మీద దెబ్బకొట్టానని రచయిత అనుకుంటే అనుకోవచ్చునేమో గాని—ఆ సమయంలో రామ్మూర్తి మీద ఎవరికీ సానుభూతి కలగదు సరికదా—అంత చౌకబారుగా 'పేలి' నందుకు కోపం కూడా వస్తుంది! సంభాషణల్లో చాలాచోట్లను సామెతలూ, తనకు తెలిసిన సందేశాలూ కూడా వాడాడు రచయిత. ఇదంత మంచి పద్ధతి కాదు. నాటకాల్లోనూ నాటికల్లోనూ ఇందువల్ల నాటిక ప్రదర్శించే వాళ్ళకూ, ఆ ప్రదర్శన చూసేవాళ్ళకూ కూడా బాధగానే వుంటుంది. ఆఖరికి రామ్మూర్తి స్నేహితుడు శివరామ్ అతనికి "జ్ఞానోపదేశం" చెయ్యటం కూడా అసహజంగానే వుంది. ఇంట్లో భార్య కూడా వుద్యోగం చేస్తే, గృహపరిశ్రమలుచేసో సంసారానికి రాళ్లు సంపాయించాలని చెప్పగానే, రామ్మూర్తి ఎగిరి గంతేయటం అంతకన్నా అసహజంగా వుంది. వెంటనే భార్య దగ్గరకు వెళ్ళి "ఇన్నాళ్లూ నరకం అనుభవించినమానే ఇప్పుడు స్వర్గాన్ని (త్రిశంకుకాదు) అనుభవిద్దాం. గడ్డురోజులుపోయి మంచిరోజులు దాపురించాయి" అంటాడు. వాళ్ళకు మంచి రోజులు దాపురించాయో లేదో కాని—ఈ నాటిక చదివాక మనకు 'త్రిశంకుస్వర్గం' దాపురిస్తుంది.

'ఆర్కే'.

## ఇల్లు కాదు..ఇల్లాలు

"మీరు కోప్పడకండా ఉంటే ఒకమాట చెప్తాను. సంధ్యకీ ఇష్టమే ప్రభాకరమంటే." ఆపైన మాట్లాడటానికి ధైర్యం చాలలేదు మూర్తికి.

సుందరంగారి మొహంలో అవమానం కోపం తాలూకు ఛాయలు ఒక్కసారి శ్రావణమేఘాల్లా పరుచుకున్నాయి.

"ఏమిటోయ్, నువ్వనేది మనమ్మాయిని అతనికీయమంటావా?"

"ఆలోచించి చూడండి. అంతకన్న వేరే ఉపాయం కన్పించటంలేదు."

"ఫారిన్ రిటర్న్డ్‌ని తీసికొచ్చి చేస్తాను. ఏమిటనుకొన్నావో?"

"కాని ఊరంతా గుప్పుమంటున్నది. ఎవరి నోటవెంటచూసినా వీళ్ళిద్దరిపేర్లే. ఎవరు ధైర్యంచేసి చేసుకొంటారు?"

"అతని ఆస్తిపాస్తులేమిటో మనకు తెలియవు కదా?"

"మన అంతస్తుకేమీ తీసిపోయిన వాళ్లు కాదండీ వారు. పెళ్ళి జ్యేష్ఠమాసంలో చేసినా, ఖాయమనుకుంటే ఎవరూ కొరత్తేరు."

సంధ్యను పిలిపించి అడిగారు. సిగ్గుపడింది చెప్పటానికి. ప్రభాకరం గదికిపోయి అడిగారు—సన్నగా నవ్వి ఊరుకున్నాడు.

ఆమర్నాడు ప్రభాకరం పాఠం చెప్తున్నాడు. సంధ్య ఊహూ సిగ్గుపడుతోంది. పెళ్ళి కూతుర్లా తలవంచుకు కూర్చుంది.

"ఎందుకంత సిగ్గు? ఇంకా ఆ మూడు ముళ్ళూ పడలేదుగా?" చుబుకం పట్టుకు మొహం పైకి ఎత్తుతూ అన్నాడు ప్రభాకరం.

కోపంగా చూస్తో—"ఆ మూడు ముళ్ళూ పడితే ఈ ఫిజిక్స్ పాఠం ఎందుకు?" అంది సంధ్య.

"అవునవును. అప్పుడు నువ్వే నాకు కొత్త పాఠాలు నేర్పుతావ్?"

"పొండి మీరు మరీను. ఎందుకా మీరు నాకు ట్యూషను చెప్తానన్నది? ఏమో ననుకున్నాను—భలే తెలివయిన వాళ్ళేనండీ మీరు!"

"ఇందుకోసమేం కాదు; మీ ఇంటా కోసం" అని అందామనుకుంటూండగా సుందరంగారు ఏదో ఎక్స్‌ప్రెస్ లెటరు తీసుకుని మేడమీదికి వచ్చారు.

"ఇదిగో చూడమ్మాయ్! మనవాడిని మళ్ళీ బెజవాడ వేశారుట. రేపు బయల్దేరి వస్తున్నాడు. ఇంకానయం మనమీ మేడ ఎవరికీ అద్దెకీయ లేదు?"

ప్రభాకరానికి ముచ్చెమటలు పోశాయి. పరుగెత్తాడు మూర్తి దగ్గరకు. మూర్తి టాయిలెట్ అయి ఎక్కడికో పోబో తున్నాడు.

"నీ తెలివంతా బూడిదలోపోసిన పన్నీరయింది! అసలు విషయం చెప్పాడు; నోరు తెరిచాడు మూర్తి.

* * *

ప్రభాకరానికి తన కూతుర్నిస్తానని వచ్చిన రామమూర్తిని వెంటబెట్టుకుని బెజవాడ బయల్దేరబోతున్న రామనాథంగారికి పోస్ట్‌మాన్ ఒక ఉత్తరం ఇచ్చిపోయాడు.

"ఇల్లుకూడా మంచిది ఒకటి చూసిరండి పెళ్ళి అవగానే కాపురం పెట్టించవచ్చు." అన్న భార్య మాట ఒక చెవితో వింటూ ఉత్తరం చదవసాగారు.

పూర్తిగా చదివి క్రింద తలకిలపడిపోయారు.

భార్యా, రామమూర్తీ ఆశ్చర్యంగా ఆయనవంక చూస్తున్నారు.

"ఏమిటండి? అది?"

"ఇంక మనం బెజవాడ పోనవసరం లేదండి. మావాడు వ్రాసిందీ ఈ ఉత్తరం. ఇల్లు ఇంకా దొరకలేదుటగాని ఇల్లాలు దొరికిందిట. గొప్ప ఘనకార్యమే సాధించాడు." ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor S. Sambhu Prasad